

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 251 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 07, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# పగటి వేషగాళ్ళు పచ్చి మోసగాళ్లు

అవకాశం వచ్చిందని ఆగమాగం చేస్తున్నారు

నిజాయితీగా కొనసాగాల్సిన రాజకీయాలు నీతిమాలుతున్నాయి

అవతలి పార్టీలను దాడులు చేసి పదవలు సంపాదించుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి

పట్టపగలే వచ్చి మోసాలకు పాల్పడుతూ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు

కారణాలు వెతుక్కుని సామాన్యుల జీవితాలను సర్వనాశనం చేస్తున్నారు

ఒక్కొక్క నాయకుడు పదేసి సంఖ్యలో పేర్లు రాసుకొని పగబడుతున్నారు

రాత్రంతా కలిసి తాగుతారు తెల్లారగానే పగస్తుల్లా నటిస్తున్నారు

సామాన్యులను వేధిస్తే వాళ్ళ ఉసురు ఊరికే పోదు 10 రేట్లు కలిపి తాకుతుంది

రాజకీయ ఎత్తుగడల్లో పచ్చి మోసాలు దాగి ఉన్నాయి

దేశం చిన్నబోయింది ప్రజలు మోసపోయారు

చరిత్ర కలిగిన వ్యక్తులను చిందరవందర చేస్తున్న దగుల్బాజీ రాజకీయం : డాక్టర్ బరి గెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డిస్క్:-**

రాజకీయాన్ని రాజకీయంగా కొనసాగించాలి కానీ రాక్షసత్వాన్ని తలపించేలా విధ్వంసాలకు పాల్పడకూడదని డాక్టర్ బరిగెల శివ రుడిగా చెప్పారు. నిన్నటి రోజున పులివెందులలో టిడిపి వైయస్ఆర్సిపి పార్టీల మధ్య జరిగిన విధ్వంసకరమైన దాడులు రక్త చరిత్రను ప్రదర్శించాయన్నారు. రాజకీయ పదవి కోసం ప్రాణాలు తీసేస్తాయికి వస్తు దాడులు చేయకపోతే,నాయకులను చెదరగొట్టకపోతే, అవతల పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి,బెదిరించకపోతే గెలవలేననే పరిస్థితులు నేటి రాజకీయాల్లో లెక్కలేనంతగా చూడాల్సి వస్తున్నందుకు నేటి రాజకీయాలు ప్రజాస్వామ్యంపై పగబట్టి ఇటు రాజకీయాలను అటు ప్రజలను శాసిస్తున్నారన్నారన్నారు. పట్టపగలే దోపిడీదారుల కన్నా ఎక్కువ కుయుక్తుల పన్నుతున్నడంలో వివిధ పార్టీల నాయకులు విచిత్రంగా మారిపోయారన్నారు. ప్రజలను ప్రజాస్వామ్యాన్ని ప్రజాక్షేత్రంలో రక్షించాల్సిన బాధ్యత అట్టిదానికి కారకులైన రాజకీయ నాయకులపై ఉంటుండగా కొన్నిచోట్ల రాజకీయ పరిణామాలు పగటి వేషగాళ్లకున్న అద్వానంగా తయారైపోయారన్నారు. రాజకీయాలంటేనే ప్రతీకార కక్షలతో రగిలిపోయే పగలను పెంచి పోషించడంలా తయారు చేస్తున్నారన్నారు. ఏ రాజకీయ నాయకుడైన ఏ రాజకీయ పార్టీ ఐనా ఏ రాజకీయ ప్రభుత్వమైన రాజకీయపరిత్వాన్ని రాజకీయ పరపతిని రాజకీయ ప్రజాసేవను అనుకున్న రీతిలో కొనసాగించలేక రాజకీయ వైరుధ్యాలను రాజకీయ విద్వేషాలను రాజకీయ శత్రుత్వాలకు పాల్పడుతూ రాజకీయ విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పదవులను పొందడం కోసం వాడుకుంటూ ఉన్నారన్నారు. పచ్చి మోసాలకు పాల్పడడంలో ఎక్కువగా చూడవలసిన ప్రధాన అంశాలలో ఎక్కువగా కనిపించేవి రాజకీయ కక్షలు రాజకీయ పరిపాలనలో తీసుకునే అసమర్థపు నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో దుర్వినియోగ పరచటాలు ప్రజలపై పన్నుల బారాలు పెంచడానికి అనైతిక నిర్ణయాలలో ప్రజలను కట్టడిచేడాలు

- మిగతా 2లో..

## బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?

42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?

మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం

బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి

2



## పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి

మోడీని గద్దె దించితేనే బిసి బిల్లు సాధ్యం

మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(జై భీమ్ న్యూస్):**

బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాహుల్‌ను ప్రధానిని చేసి బిల్లు ఆమోదింప చేసుకుంటామని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలన్నారు. కేంద్రం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కోటా బిల్లులు కేంద్రం దగ్గర పెండింగ్ లో ఉన్నాయన్నారు రేవంత్. నాలుగు నెలలుగా బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు రేవంత్ రెడ్డి. అపాయింట్ మెంట్ ఇవ్వాలని రాష్ట్రపతిని కోరితే ఇవ్వడం లేదన్నారు. రాహుల్ అనుమతితో తెలంగాణలో కులగణన చేపట్టామని చెప్పారు రేవంత్. రాహుల్ గాంధీ ఆశయం మేరకు 42 శాతం బీసీ కోటాబిల్లు తెచ్చామని చెప్పారు రేవంత్. 42 శాతంబీసీ కోటాం పోరాటం చేస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు.



3


## సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

## రాజకీయాలు ఆపాదించి దళిత అధికారులను బలి పశువులు చేయొద్దు

పోస్టింగ్ లలో అగ్రవర్ణాల అధికారులకు ఒక న్యాయం దళిత అధికారులకు మరో న్యాయం తగదు

ఐ%డ%పి ఆర్ జాయింట్ డైరెక్టర్ కస్తూరి బాయి పోస్టింగ్ అంశంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ లేఖ




2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# పగటి వేషగాళ్ళు పచ్చి మోసగాళ్లు

మొదటి పేజీ తరువాయి

అన్నిటికన్నా ప్రధానంగా అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తూ సమాజం పైకి వదలడాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పరిపాలన కొనసాగించడానికి ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న వాళ్లను అని వేయడాల వంటివి ప్రధానంగా నేటి రాజకీయాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. అధికార ప్రభుత్వ యంత్రాంగాలు ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ రాజకీయ పార్టీకి గులాంగిరిలు చేయడం ఒక్కటే మార్గంగా ఎంచుకొని అధికారిక హోదాలో మరో పగటి వేషదారులను చూసేలా వాళ్ళ వాళ్ళ నడవడికలను సమాజం ముందు ప్రదర్శిస్తున్నారన్నారు. నిజజీవితంలో ఆకలికి అలమటిస్తున్న బీదవాళ్లు పొట్టకూటి కోసం పగటివేషాలు వేసుకొని బుక్కెడంత బువ్వ కోసం ఇంటిల్లిపాది ఇళ్ల చుట్టూ తిరుగుతూ జీవనం గడుపుతుండగా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు ప్రజలను మోసగిస్తూ పైస సంపాదన కోసం పగటివేషదారుల కన్నా అతి దారుణమైన స్వభావాన్ని కొనసాగిస్తు వాళ్ళు సంపాదిస్తుందటమే కాకుండా వాళ్ళ చుట్టుపక్కల ఉన్న అసాంఘిక ముఠాల ఆస్తులు ఎక్కడ లేనంతగా పెరిగిపోతున్నాయి అంటే నిజమైన విశ్వదారులను బుక్కెడంత బువ్వ కోసం పగటి వేషాలు కొనసాగిస్తుంటే రాజకీయ వేషధాలు అధికార విశ్వాసదారులు అసాంఘిక శక్తుల వేషధారులు భూకబ్జా దారులైన వేషదారులు నకిలీ వేషదారులతో సమాజంపై పడి ప్రజా సొమ్మును పందికొక్కుల పిక్కతింటున్నారన్నారు. దేశ విలువలు దిగజారి పోవడానికి రాజకీయ వేషధారాణే ప్రధాన కారణమన్నారు. పదవి ఉన్నంతకాలం అంగరక్షకులను పెట్టుకుని విర్రవీగుతూ ముందు పదిమంది వెనుక పదిమంది వాహనాలతో ఎక్కడ తిరిగినా సై... సై...అంటూ సైరన్ శబ్దాలను మోగిస్తూ ప్రజారావానకు శబ్ద కాలుష్యానికి తీవ్రమైన ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ప్రతి పోలీస్ స్టేషన్ కు అధికార పక్షం తరఫున పదిమంది నకిలీ గాళ్లను పరపతి నాయకులుగా చలామణి సాధించుటకు అధికార పార్టీ నాయకులు ప్రోత్సాహాన్ని ఇస్తూ బలపరుస్తూ అలాంటి నకిలీగాల్ల మాటలు వింటేనే తప్ప లేదంటే పోలీస్ అధికారుల పోస్టింగులు తొలగించే వరకు అక్రమార్కుల బల ప్రయోగం బలపరచబడుతుంటే ప్రజాస్వామ్యం ఇన్ని కుట్రలను భరించలేక కంటతడి పెడుతూ కన్నీరు మున్నీరు అవుతుందన్నారు. నకిలీ గాళ్ళకు శత్రువులైన సామాన్య వ్యక్తులపై పోలీస్ అనే ఆయుధాన్ని బలవంతంగా ఉపయోగిస్తూ సామాన్యుల జీవితాలను నాశనం చేయడం కోసం పోలీసులను క్షేత్రస్థాయిలో వాడుకుంటున్నారన్నారు ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడుస్తూ మాకు అధికారం ఉన్నదని సామాన్యులపై విర్రవీగుతున్న అధికారులు నేడు నకిలీ గాళ్లను సంతోష పరచడం కోసం సామాన్యులను వేధించడానికి 365 రోజులు తీవ్రంగా శ్రమ పడగలరేమో కానీ వాళ్లు చేస్తున్న అక్రమాల పరిణీతిని బట్టి, కుట్రలను బట్టి సామాన్య ప్రజల తరఫున ప్రకృతి అనే భగవత్ స్వరూపం ఒక్కసారిగా మొత్తితే దిక్కుతోచకుండా పోగలరు జాగ్రత్త సుమా అంటూ నకిలీ గాళ్లను బలపరుస్తున్న పోలీస్ అధికారులకు నవసమాజం హెచ్చరిస్తుందన్నారు.ప్రజాదారణ పొందుకోవడం కోసం నిజాయితీని కనపర్చాల్సింది పోయి పగటి వేషాలు వేస్తున్నారన్నారు.పైపైకి బాగున్నట్టు నటిస్తూ లోలోపల విషపు కుట్రలను నింపుకుంటున్నారన్నారు.పదవులు శాశ్వతం కాదని తెలిసినప్పటికిని పగలు వీడటం లేదన్నారు.మనస్సాక్షిని చంపుకొని మారువేషధారణలో మరపురాని పగలను పన్నుతున్నటువంటి రాజకీయ నాయకులు ఎవరైతే ఉన్నారో వాళ్ల జీవితాలు పదవులు ముగిశాక పలకరించే మనుషులు కూడా దగ్గరకు రాకుండా దక్కకుండా పోతారన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.పోలీసు వ్యవస్థను అధికార వ్యవస్థను ప్రజాస్వామ్య రక్షణ కోసం ప్రజల యోగక్షేమాల కోసం ఉపయోగించుకోవాలి గాని వ్యక్తిగత వేషధారణ కొనసాగిస్తూ నకిలీగాల్లను అడ్డం పెట్టుకొని నయవంచనకు పాల్పడుతూ ప్రజా సొమ్మును సంపాదించుకోవడం కోసం పగటివేషధారణను కొనసాగిస్తున్న ప్రతి నాయకునికి ప్రకృతి ప్రతిరూపం సమయం శాశ్వత రూపంలో దెబ్బకొట్టబోతుంది జాగ్రత్త అంటూ తీవ్రంగా హెచ్చరించారు.నడిమంత్రపు సిరి నడి నెత్తికెక్కితే వెల్లకిల గాని... బోర్ల బొక్కలగాని...పడగలం సుమా ....పైలమంటూ ఇకనైనా పగటి వేషాలు మాని పచ్చి మోసాలు వీడి ప్రజలకు సేవ చేయండి అంటూ ప్రజల తరఫున ప్రత్యక్షంగా హెచ్చరించారు.

# భద్రకాళి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో వనమహోత్సవం

**50 రకాల పండ్ల, పూల మొక్కలు సిబ్బంది**





**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశముల మేరకు దేవాలయ ప్రాంగణంలో 50 రకాల పూలు, పండ్ల మొక్కలు నాటుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు తానుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, బింగ్ సతీష్, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, దేవాదాలయ కార్యనిర్వహణాధికార, సహాయ కమీషనర్ రామల సునీత, భద్రకాళి శేషు, పర్యవేక్షకులు విజయకుమార్, కృష్ణ, శ్యామ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు ఆపాదించి దళిత అధికారులను బలి పశువులు చేయొద్దు

**పోస్టింగ్ లలో అగ్రవర్ణాల అధికారులకు ఒక న్యాయం దళిత అధికారులకు మరో న్యాయం తగదు**

**ఐపి ఆర్ జాయింట్ డైరెక్టర్ కస్తూరి బాయి పోస్టింగ్ అంశంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ లేఖ**

**విజయవాడ (జై భీమ్ న్యూస్) :**

సమాచార పౌర సంబంధాల శాఖలో ఎలాంటి ఆరోపణలు,పాత్ర లేని దళిత మహిళ అధికారి కస్తూరిబాయి కి తక్షణమే పోస్టింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు.ఈ మేరకు ముఖ్యమంత్రి మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి రాసిన లేఖలో సురేష్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొన్ని పత్రికలకు ప్రభుత్వ ప్రకటన ఇచ్చే అంశంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను అందరికీ పోస్టింగులు ఇచ్చి ఎలాంటి తప్పు చేయని,అసలు సంభందం లేని మహిళా అధికారి జాయింట్ డైరెక్టర్ తేళ్ల కస్తూరిబాయి కి పది నెలలుగా పోస్టింగ్ ఇవ్వకుండా ఉంచటం సహజన్యాయ సూత్రాలకు విరుద్ధమని తెలిపారు.పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వడం,ఇవ్వకపోవటం పై ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేసే బాధ్యత ఐ అండ్ పిఆర్ కమీషనర్ పరిధిలో ఉంటుందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో కమిషనర్ గా పనిచేసిన విజయకుమార్ రెడ్డి పై మాత్రం ఎలాంటి విచారణ,చర్యలు లేకుండా అతన్ని కేంద్ర సర్వీసులకు పంపటం అక్షేపణీయమని తెలిపారు.అందులో మిగతా అధికారులకు కూడా తిరిగి పోస్టింగ్ లు ఇచ్చారని కేవలం దళిత మహిళా అధికారి అయిన కస్తూరిబాయికి మాత్రం అధికారులు పోస్టింగ్ ఇవ్వకపోవడం ఆమె పట్ల అధికారులకు ఉన్న వివక్ష,అవమానకర వైఖరి వల్లే అయి ఉంటుందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ విజిలెన్స్ విచారణలో కస్తూరిబాయి పాత్ర ఏమీ లేదని,ఆమెపై ఎలాంటి ఫిర్యాదులు కూడా లేవనే విషయం ఉన్నతాధికారులకు తెలుసని అన్నారు.కస్తూరి బాయి కి పోస్టింగ్ ఇవ్వకుండా ఉండడానికి ,ప్రభుత్వ పెద్దలు,అధికారుల వద్ద ఆమెను ఇబ్బంది పెట్టేలా,ఆమెకు ఒక రాజకీయ పార్టీ ముద్ర వేసేలా కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో కథనాలు ప్రచురించి కుట్రలు చేస్తున్నారని తెలిపారు.దళిత అధికారులు,ఉద్యోగులకు రాజకీయాలను ఆపాదించి బ్లాక్ మెయిల్ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని దళిత అధికారులు,ఉద్యోగులను కోరారు.దళిత మహిళా అధికారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా,ఆత్మస్థైర్యం దెబ్బతినేలా కథనాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని సురేష్ బాబు కోరారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి పార్థసారథి ఈ అంశంలో జోక్యం చేసుకొని తక్షణమే ఆమెకు తిరిగి పోస్టింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని,తద్వారా దళిత అధికారులు,ఉద్యోగులకు ధైర్యం,ఆత్మగౌరవం పెంచేలా భరోసా కల్పించాలని సురేష్ బాబు కోరారు.

# అమ్మతనాన్ని అమ్ముకున్న నమ్రత

**ఫర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి**

**హైదరాబాద్,ఆగస్ట్6(జై భీమ్ న్యూస్):**

అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయటపెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు. కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ- సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు- పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు- పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు- పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటికే 15 మందిని అరెస్టు చేయగా.. మరికొందర్ని అరెస్టు చేయవచ్చని సమాచారం. ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ- సెంటర్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు- తెలిసింది. మంగళవారం పోలీసు కస్టడీ ముగియడంతో ఆమెను మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి, తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు, సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న బినామీ డాక్టర్ విద్యుల్లతను పోలీసులు విచారించి సృష్టిలో మోసాలపై కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇటీవల నమ్రత రాజస్థాన్‌కు చెందిన గోపాల్ సింగ్ దంపతులను సరగసీ పేరిట నమ్మించి.. మోసగించిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఒడిసా దంపతులకు పుట్టిన బిడ్డను రూ.90 వేలకు కొన్న నమ్రత.. ఆ బిడ్డను రాజస్థాన్ దంపతులకు రూ.35 లక్షలకు విక్రయించింది. సరగసీ పేరుతో శిశు విక్రయాలకు పాల్పడుతున్న నమ్రతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు- పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిసింది. ఆ ముఠాలకు బట్టి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు చెల్లించి చిన్నారులను కొంటు-న్నట్లు- గుర్తించారు. ఆ పిల్లల్నే సరగసీ ద్వారా పుట్టినట్లు నమ్మించి పిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 నుంచి 50 లక్షలు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ దందాలో హర్ష, పవన్, నందిని అనే వ్యక్తులు కీలకంగా వ్యవహరించినట్లు- పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ ఒక్క కేసు ఆధారంగా మిగతా ఫర్టిలిటీ సెంటర్ల తీరును పరిశీలించాలి. వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలి.

# అంబాల అంగన్వాడీ కేంద్రంలో ఆరు నెలల పాపకు అన్నప్రాసన



**హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అంబాల గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆరు నెలలు నిండిన బేబీకి అన్నప్రాసన ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామంలో సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల యొక్క ప్రాముఖ్యత గురించి బాలింతలకు, తల్లులకు అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు ఎం రజిత, వినోద, శ్రీలతలు కలిసి తల్లులు పిల్లలకు ఎలా పాలు పట్టాలో ఎన్ని సంవత్సరాలకు పాలు ఇవ్వాలో తల్లిపాలు ఇవ్వకపోతే కలిగే నష్టాల గురించి ఇంతకు సూచనలు సలహాలు చేయడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 170వ బూత్ అధ్యక్షులు పులి సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా "ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు" పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామం రేపటి మార్పు అనే అంశంపై ప్రచారాన్ని నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాసు ప్రణయ్, మండల ప్రభారి కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా బిజెపి నాయకులు గుండెకారి కోటేశ్వర్, బొల్లెపల్లి మహేష్ గౌడ్, సూదుల రవీందర్ రెడ్డి కోట నరసయ్య గౌడ్ నరిగె రాజేష్ తీగల రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు

**మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటించిన కనిమొళి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(జై భీమ్ న్యూస్):**

బీసీ రిజర్వేషన్లు పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుం టోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నా యని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏ-కై-క రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు-లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

# సంపాదకీయం

## ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్ధమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా - అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ

**జగిత్యాల, ఆగస్టు6(జై భీమ్ న్యూస్):**

తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీక చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. డీటీవో వద్ద లభించిన రూ.22 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# మద్యంతోనే పథకాలు గట్టెక్కాలి

**కొత్త మద్యం విధానంతో అధిక ఆదాయంపై దృష్టి**

**అమరావతి,ఆగస్ట్6(జై భీమ్ న్యూస్):**

సూపర్ సిక్స్ అమలు కావాలంటే మద్యం బాగా అమ్మాలి. మద్యంతో ఆదాయం పెరగాలి. ఆదాయ వనరులు పెంచుకోవాలి. జగన్ ఏకంగా నకిలీ మద్యంతో ఆదాయాన్ని పెంచుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీకి పచ్చజెండా ఊపింది. జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్ట రుకు రూ.50–రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100– రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకా ణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బా ర్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి.బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధా రిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉంటుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉంటుందని చెబుతున్నారు.మద్యం బార్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీకి రూపకల్పన చేసింది.

గత వైసీపీ ప్రభుత్వంలో 2022–25 మధ్య అమలైన మద్యం బార్‌ల పాలసీ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం బార్‌ల పాలసీ అమలుకు గ్రీన్‌సిగ్నల్ పడింది. ముందస్తుగా ఈ పాలసీ అమలుకు రాష్ట్రంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఆ ఉపసంఘం ఇచ్చిన అధ్యయన నివేదిక ఆధారంగా కొత్త బార్ల పాలసీ అమలుకు శ్రీకారం చుట్టనుంది.ఈ పాలసీలో భాగంగా గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించనున్నారు. కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకాణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వరలో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది.దీంతో ఆదాయం ఆశాజన కం గా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడ నట్టు వదిలేస్తున్నా.. ఆదాయం మెరుగుపడడం లేదు.బార్‌ల లైసె న్స్‌ల మాదిరిగానే పర్మిట్ రూంలకు ఈ సెప్టెంబరు నుంచి అనుమతులిచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లాల్లో2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. మద్యం షాపుల తరహాలోనే బార్లకు లాటరీ తీయాలని ప్రభుత్వం యోచిస్తోంది. జగన్ హయాంలో వేలం విధానంలో రెండేళ్ల పరిమితికి జారీ చేసిన లైసెన్స్‌లను గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త బార్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. లైసెన్స్ ఫీజుల నిమిత్తం రెండు ప్రతిపాదనలను ఎ–క్సై–÷–సజ్ శాఖ సిద్ధం చేసింది. నగర పంచాయతీల్లో రూ.35 లక్షలు, మునిసిపాలిటీ–ల్లో రూ.40 లక్షలు, నగరపాలక సంస్థల పరిధిలో రూ.45 లక్షలు మొదలు ప్రతిపాదన కాగా.. వరుసగా రూ.55 లక్షలు, రూ.65 లక్షలు, రూ.75 లక్షలు రెండో ప్రతిపాదనగా ప్రభుత్వం ముందుంచింది. అయితే ఖచ్చితంగా ఒక్కొక్క బారుకు నాలుగు దరఖాస్తులు పడాల్సిందేనన్న నిబంధన ఉంది. ప్రభుత్వం మొదటి ప్రతి పాదనకు మొగ్గు చూపుతుండగా ఆదాయం తగ్గుతుండడంతో ఏంచేయాలో ప్రశ్నార్థకంగా మారింది.

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

**తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?**
**42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?**
**మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్**
**ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం**
**బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(జై భీమ్ న్యూస్):**

బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్దతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు– ఇటు– గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు– మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలే తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

**న్యూఢిల్లీ, ఆగస్టు6(జై భీమ్ న్యూస్):**

సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# బాలల సంరక్షణకు మనమంతా సమన్వయంతో పనిచేయాలి





### పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డిసిపి(అడ్మిన్) ఎన్ రవి

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డిసిపి(అడ్మిన్) ఎన్ రవి అన్నారు. వరంగల్ కమిషనర్ అఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం 1జులై 2025 నుండి జులై 31.2025 వరకు జరిగిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత పై సమీక్ష, కార్యచరణ అంశంపై సుబేదారిలోని అసంత భవన్ నందు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్ పెక్టర్ జె. శ్యాంసుందర్ అధ్యక్షతన ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల నుండి వచ్చిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్, ఇతర ప్రతినిధులతో ముఖ్య అతిధి ఎన్ రవి అడిషనల్ డిసిపి మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది పిల్లల్ని సంరక్షించడం జరిగిందని అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా వివిధ శాఖల అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగస్వాములైన టీం సభ్యులందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ వినోద, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్ పెక్టర్ జె శ్యాంసుందర్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వరంగల్ చైర్ పర్సన్ వసుధ, జనగామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ఉప్పలయ్య, హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, బాలల సంరక్షణ విభాగం అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు చాణిక్య, రజిత, రాజకుమారి తదితరులతో పాటు సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్ బత్తుల కర్ణ తదితరులు పాల్గొన్నారు. అందరికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఆచార్య జయశంకర్ జయంతి వేడుక



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి ఉత్సవాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, డిఆర్డివో మేన శ్రీను, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెలవారి సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాములను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాంల వద్ద పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ అంశాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాంలకు వేసి ఉన్న సీల్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి బద్రు నాయక్

**రూ.22 వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు**

**జగిత్యాల జిల్లా జై భీమ్ న్యూస్**



జగిత్యాలలో రవాణశాఖ అధికారి కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.22 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జిల్లా రవాణ అధికారి భద్రు నాయక్. శశిధర్ అనే వ్యక్తి నుంచి పట్టుకున్న జేసీబీని విడిపించేందుకు రూ.22 వేలు లంచం డిమాండు.. ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న డీటీవో భద్రు నాయక్.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఘననివాళులార్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట కార్యాచరణ అనే సైద్ధాంతిక నిబద్ధతతో రాష్ట్ర సాధనోద్యమ భావజాల వ్యాప్తి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా వారితో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, ఉద్యమ సంబంధాన్ని స్మరించుకున్నారు. ఆనాటి ఉద్యమ కాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను ఉద్యమం దిశగా చైతన్యం చేసే దిశగా, రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలను, ఎత్తుగడలను అమలు చేసే దిశగా మలి దశ ఉద్యమ పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిది అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నిజం చేస్తూ, వారి స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే వారికి మనం అందించే ఘన నివాళి అని యువత అంతా వారిని ఆదర్శంగా తీసుకోని ముందుకు వెళ్ళాలి అని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు.



## మాజీ మంత్రి ఎర్రబెల్లికి భారీ ఎత్తున ఘన స్వాగతం పలికిన ఉత్సవ కమిటీ నాయకులు





**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలం చెర్లపాలెం గ్రామంలో శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, శివపార్వతి, సీతారామ, నవగ్రహ సహిత శ్రీ అభయాంజనేయస్వామి వార్ల నూతన దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో స్థానిక ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు భారీ ఎత్తున స్వాగతం పలికాగా, స్థానిక ప్రజలు, తొర్రూర్ మండల పార్టీ, రాయపర్తి మండల పార్టీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్యకలాపాలపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం లోక్‌సభలో సింగరేణి కంపెనీ (ఎస్ సీసీఎల్)పై కీలక ప్రశ్నలు అడిగారు. వరంగల్ ప్రాంతానికి సింగరేణి ఇచ్చిన ఉద్యోగాలు, ఎస్సీ అభ్యర్థుల నియామకాలు, భవిష్యత్తులో సింగరేణి విస్తరణ గురించి వివరాలు తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అందులో భాగంగా 2020 నుండి 2025 వరకు వరంగల్‌లో 1,136 స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. సింగరేణి కారణంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలన్నారు. సింగరేణి ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత ఉండాలని స్పష్టం చేసారు. అలాగే, వరంగల్‌లో సింగరేణి విస్తరణ జరగితే యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని, జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. సింగరేణి కంపెనీ విస్తరణకు వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

## మీకు పీఎం కిసాన్ సాయం ఇంకా రాలేదా?

**వెంటనే 18001801551 ఈ నంబర్ కి కాల్ చేయండి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

దేశంలోని 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పెట్టుబడి సాయం కింద రూ.2 వేలు జమ చేసింది కేంద్రం. ఆగస్టు 2వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి పర్యటనలో భాగంగా పీఎం కిసాన్ 20వ విడత నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా రైతుల అకౌంట్లలో రూ.2 వేల చొప్పున జమ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతుల ఖాతాల్లో మొత్తంగా రూ.20,500 కోట్లు జమ చేశారు. అర్హులైన రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ కాగానే వారి వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు అలర్ట్ వస్తుంది. బ్యాంకు నుంచే కాకుండా కేంద్ర వ్యవసాయ శాఖ సైతం పీఎం కిసాన్ నిధుల విడుదలపై సందేశాలు పంపుతుంటుంది. అయితే, 20వ విడత నిధులు చాలా మంది అర్హులైన రైతులకు అందలేదని సమాచారం. మరి మీకు కూడా ఇంకా రూ.2000 జమ కాకుంటే ఏం చేయాలో తెలుసుకుందాం. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద పెట్టుబడి సాయం అందుకోవాలంటే రైతులు బ్యాంకు ఖాతాతో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ లింక్ చేయాలి. ఇ-కేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఇలా చేసిన రైతులకే 20వ విడత నిధులు అందిస్తామని కేంద్ర వ్యవసాయ శాఖ చాలా కాలంగా చెబుతూనే ఉంది. ఇప్పటికీ కొంతమంది రైతులు కేవైసీ పూర్తి చేయనట్లు తెలుస్తోంది. వారందరికీ ఆగిపోనున్నాయి. వారు ఇ-కేవైసీ పూర్తి చేసిన తర్వాతే నిధులను విడుదల చేయనున్నారు. అయితే, మీకు కేవైసీ పూర్తి చేసినా మీకు నిధులు జమ కాకపోతే కంగారు పడాల్సిన పని లేదు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు అర్హులైన వారికి రావడంలో ఇబ్బందులు తలెత్తితే వాటిని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ హెల్ప్‌లైన్ నంబర్ అందుబాటులోకి తీసుకొచ్చింది. మీరు వెంటనే ఈ టోల్ ఫ్రీ నంబర్ 18001801551కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. మీ భూమి ఖాతా నంబర్, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వంటి వివరాలు తెలియజేయడం ద్వారా మీకు రావాల్సిన నిధులు ఎందుకోసం ఆగాయి, స్టేటస్ ఏంటి అనే వివరాలను అధికారులు తెలియజేస్తారు. అయితే, పీఎం కిసాన్ సాయం రాకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. మీరు ఆదాయపు పన్ను రిటర్నులు ఫైల్ చేసినా, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నా మీకు పీఎం కిసాన్ సాయం ఆపేస్తారు. అనర్హులను ప్రతి ఏటా తొలగిస్తూ వస్తోంది కేంద్రం. అలాగే కొత్తగా భూమి పాస్‌బుక్ తీసుకున్న రైతులను చేర్చుతోంది. మీరు పీఎం కిసాన్ వెబ్‌సైట్లోకి వెళ్లి లబ్ధిదారుల జాబితాలో మీ పేరు ఉందో లేదో ముందుగా తెలుసుకోవాలి. అందులో ఉండి కూడా మీకు నిధులు రాకపోతే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. సమస్యను పరిష్కరించి నిధులు జమ చేస్తారు. అలాగే మీ స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సైతం కలిసి వివరాలు తెలుసుకోవచ్చు.

## బోనమెత్తిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

పాలకుర్తి మండల కేంద్రంలోని దర్దేపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగే దండెమ్మ తల్లి బోనాలకు మరియు పెద్దమ్మ తల్లి బోనాలకు ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా బోనమెత్తి ప్రత్యేక పూజలు చేసి నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు, యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి







**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలోని కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**హన్మకొండ జిల్లా (ధర్మసాగర్) జై భీమ్ న్యూస్**

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీలోని తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ సదానందం, పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ప్రజా శ్రేయస్సుగా విద్య, వైద్యం నరసింహ రెడ్డి









**జై భీమ్ న్యూస్ కే. యూ క్యాంపస్.**

విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన "డాక్టర్ కే. జయశంకర్ 13 వ స్మారక ఉపన్యాస కార్యక్రమం" సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర ఉద్యోగులు, బోధనా ఉద్యోగులను ఉద్దేశించి "డెవలప్మెంట్ డిస్పరిటీస్ అండ్ ది పెర్ఫార్మన్స్ అఫ్ ది సోషల్ సెక్టార్ ఇన్ ది సౌతేర్న్ స్టేట్స్ అఫ్ ఇండియా అనే అంశం పై స్మారక ఉపన్యాసం చేసారు, డాక్టర్ కే. జయశంకర్ జయంతి రోజున ఆయనకు నివాళి అర్పిస్తూ, డాక్టర్ జయశంకర్ సామజిక ప్రజాస్వామ్య తెలంగాణా ను కలగన్నారు అన్నారు, డాక్టర్ జయశంకర్ నేటి తరానికి ఆదర్శం, న్యాయం కోసం, అసమానతల తొలగింపు కు కృషి చేసారు అన్నారు, గొప్ప ఉదాహరణ, ముందు చూపు గల వ్యక్తి అన్నారు, అబివృద్ధి అంటే మౌలిక వసుతులు, తలసరి ఆదాయం, స్థూల జాతీయ ఉత్పత్తి మాత్రమే కాదు అన్నారు, విద్య మరియు ఆరోగ్యం ద్వార మాత్రమే శ్రేయస్సు సాధ్యం అన్నారు, అ దీశగా రాష్ట్రాలు అడుగులు వేయాలి అన్నారు, దక్షిణాది రాష్ట్రాల తో పోల్చు కుంటే తెలంగాణా కొన్నిట వెనుకబడి ఉంది అన్నారు, సంక్షేమ దృక్పధం అవసరం అన్నారు, అయన అజెండా ను సంపూర్ణం చేయాలి అన్నారు, యువత లో సామర్థ్య లోపం ఉంది అన్నారు, ప్రాధమిక స్థాయి లో అబ్యాసన పాఠవాలు పెరగాలి, అబిజ్ఞా సామర్థ్యం దక్షిణ భారత రాష్ట్రాల తో పోల్చుకుంటే వెనుకబడి ఉన్నాం అన్నారు, ప్రాధమిక విద్యలో మాత్రమే కాదు ఉన్నత విద్య లో కుడా అదే గణాంకాలు కనపడుతున్నాయి అన్నారు, విద్య, వైద్య శ్రేయస్సు ద్వార ఉత్పాదకత పెరుగుతుంది అన్నారు, బాలికలు, మహిళల లో రక్తహినత ఎక్కువగా ఉంది అన్నారు, ప్రజల జీవన నాణ్యత తోనే శ్రేయస్సు అన్నారు, దక్షిణాది రాష్ట్రాలలో పోల్చుకుంటే ఆల్కహాల్ వినియోగం ఎక్కువ అన్నారు, స్థిరమైన అబివృద్ధి దీశాగా లక్ష్యాలు ఉండాలి అన్నారు, ప్రస్తుత గణాంకాలు, పి.పి.టి తో ఉపన్యసించారు, తెలంగాణా రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడతూ గొప్ప మానవతావాది, తెలంగాణా స్వాపినికుడు, విద్యా వేత్త, దూరదృష్టి గల వ్యక్తీ డాక్టర్ కే. జయశంకర్ అని కొనియాడారు, జయశంకర్ మెమోరియల్ ట్రస్ట్ అద్వర్యం లో 12 స్మారక ఉపన్యాసాలు విశ్వవిద్యాలయ సహకారం తో తెలంగాణా విద్య, అబివృద్ధి అంశాల పై నిర్వహించం అన్నారు, విశ్వవిద్యాలయం లో డాక్టర్ కే. జయశంకర్ పేర గోల్డ్ మెడల్ ను ఇన్స్టిట్యూట్ చేసాం అన్నారు, విశ్వవిద్యాలయం ప్రస్తుత అంశాల పై నిరంతరం గా స్మారక ఉపన్యాసాలు నిర్వహించాలి అన్నారు, విశ్రాంత కామర్స్ విభాగ ఆచార్యులు, మాజీ రిజిస్ట్రార్, డాక్టర్ కే. జయశంకర్ మెమోరియల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఆచార్య ఎ.శంకరయ్య మాట్లాడుతూ గొప్ప పరిపాలన దక్షుడు, తెలుగు, హిందీ , ఇంగ్లీష్, ఉర్దూ భాషా నిపుణుడు, గొప్ప నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తీ డాక్టర్ కే. జయశంకర్ అని కొనియాడారు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తన అద్యక్ష ఉపన్యాసం లో కాకతీయ విశ్వవిద్యాలయం అకాడమిక్ గా చాల ముందుకు వెళుతుంది అని, ఉన్నత విద్యలో విశ్వవిద్యాలయం తన ప్రాధాన్యత కొనసాగిస్తుంది అన్నారు, తెలంగాణా లో తన స్థాన్నని ఉన్నతం చేసుకుంటుంది అన్నారు, విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ ఉత్సవాల లో అడుగిడుతున్న సందర్భంలో ప్రభుత్వం నుంచి అబివృద్ధి పనులకు నిధులు రాబట్టటం లో సహకరించాలి, చొరవ చూపాలి అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం వందన సమర్పణ గావించారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృధ్వీరాజ్ స్వాగతం పలికారు, సభ ప్రారంభం లో డాక్టర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, స్మారక ఉపన్యాస కర్త ను శాలువా, జ్ఞాపిక, బోకే తో సన్మానించారు, విశ్వవిద్యాలయ బి. సి సెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఆచార్యులు, డాక్టర్ కే. జయశంకర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్నటువంటి వ్యాక్సినేషన్ ను కార్యక్రమం పరిశీలించడం జరిగినది. ఆరోగ్యఉప కేంద్రం భీమదేవరపల్లి, ఆరోగ్య ఉప కేంద్రం వంగరలో జరుగుతున్నటువంటి వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని పరిశీలించి ఉప కేంద్రాలలో ఎన్ సి డి స్క్రీనింగ్, ఫీవర్ సర్వే, డ్రై డే కార్యక్రమం, తల్లిపాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు ఆశ కార్యకర్తలు సిస్టర్ లు వివరిస్తున్న తీరును, కేంద్రాల పరిధిలో పోషణ లోపం ఉన్న పిల్లలని ఏ విధంగా మానిటరింగ్ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రెండు ఆరోగ్య కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను సిబ్బంది డి.ఎంహెచ్.ఓ దృష్టికి తీసుకురావడం జరిగింది. భీమదేవరపల్లిలో బుధవారం పది డోసులు ఇవ్వడం జరిగిందని అలాగే 70 మందికి బీపీ వ్యాధిగ్రస్తులకు 55 మంది షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఫాలోఅప్ చేస్తున్నామని తెలియజేశారు. అలాగే జూలై నెలలో 9 ప్రసవాలు జరిగాయని తెలియజేశారు. వంగర ఉపకేంద్ర పరిధిలో ఈరోజు 18 వ్యాక్సినేషన్ జోకులు ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా టీబీ ముక్త అభియాన్ లో లో భాగంగా 8 హైరిస్క్ గ్రూపులకు చెందిన గ్చెందినటువంటి వారందరినీ స్క్రీనింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా బీపీ షుగర్ ట్రీట్మెంట్ కి ప్రైవేట్ లో చికిత్స పొందుతున్న వారిని ప్రభుత్వం వైపు మళ్ళించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఇటీవల పీహెచ్సీలోని పలు చోట్ల పెచ్చులుడుతున్న, రూఫ్ నుండి వాటర్ లీక్ అవుతున్నటువంటి ప్రదేశాలను, డాక్టర్లు, సిబ్బంది భీమేష్ దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను ఆయన పరిశీలించారు., ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, ఫార్మసీ , లేబర్ రూమ్, వార్డులను సందర్శించారు. అందుతున్నటువంటి సేవలు వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. గుర్తించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో ఆశా కార్యకర్తలు తమ పరిధిలో 100 % ప్రసవములు చేసినట్టయితే వారికి నగదు పాడుతోష్కం ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారితో డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీన అఫ్రోజ్, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ జ్యోతి హెడ్ నర్స్ అరుణ, స్టాఫ్ నర్స్ ,సిస్టర్లు, ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## 55వ డివిజన్ లో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి

**55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అటికం రవీందర్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు. బుధవారం ప్రో"జయశంకర్ సార్ జయంతి సందర్భంగా 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అటికం రవీందర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ జిల్లా నాయకులు హనుమకొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీ బాబు, ఎర్రగట్టు గుట్ట దేవస్థాన మాజీ చైర్మన్ చింతల లక్ష్మణ్, గ్రామ అధ్యక్షుడు రాయకంటి సురేష్,55వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు బెతెల్లి యాకయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య, పోగుల రమేష్, మహిళా అధ్యక్షురాలు సంగాల సరోజన, చల్ల శేఖర్, యూత్ అధ్యక్షులు గుంజె సాయికుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మెరుగుత్తి రఘు,దేవర సమ్మయ్య, కోటగిరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధకులు ప్రొఫెసర్ జయశంకర్

**మడిపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుక**



**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

మడిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా బీసీ సేన జిల్లా అధ్యక్షులు రాకేష్ జంపాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తెలంగాణ ఉద్యమం నడిపించడంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర ఘనమైనదని తెలిపారు. తెలంగాణ చరిత్ర ఉన్నన్ని రోజులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉండిపోతారని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, సంద్ర రాజు, రాకేష్, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## కే.యు ప్రభుత్వ పాలన విభాగం,మానవ వనరుల విభాగాన్ని సందర్శించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్



**జై భీమ్ న్యూస్ కేయూ క్యాంపస్**

బుధవారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనా మరియు మానవ వనరుల విభాగాన్ని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా విభాగం అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు విభాగం పనితీరును సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా డా. బండ ప్రకాష్ మాట్లాడుతూ విభాగంలో విద్యార్థుల ప్రయోజనార్థం పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా. చీకటి శ్రీను, డా. ఉమశంకర్, డా. మోహన్ డా.నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోత్కూరులో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండలం ఎమ్మార్పీఎస్ మోత్కూర్‌లో ఈ రోజు ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయ శంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రసంగించిన ఉపాధ్యాయులు ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన కీలక పాత్ర, విద్యా రంగంలో చేసిన సేవలను వివరించారు. విద్యార్థులు ఆయనపై కవితలు, వ్యాసాలు, పాటలు ప్రదర్శించి గౌరవం తెలిపారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

**ఆకుల రాజేందర్ హనుమకొండ జిల్లా టీ ఎన్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎన్.జి.ఓ.ఎస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని టీ ఎన్ జి ఓస్ భవన్ లో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఓపికగా దాదాపు రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఇప్పటివరకు సమస్యలు పరిష్కారం కాలేదని కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ నాయకత్వంలో ఆగస్టు పదిహేను తరువాత సమస్యల పరిష్కారం కొరకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర సంఘం తీసుకునే కార్యాచరణలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, సారంగపాణి, జిల్లా నేతలు చీకటి శ్రీనివాస్, సలీం, సురేష్, రాజేష్ ఖన్నా, రామ్ ప్రసాద్, రాజీవ్, అనూప్, పైడి రాజు, గౌతం, శ్యామ్, మెహబూబ్, హమీద్, నిఖిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ నూతన వెహికల్ ఇంచార్జ్ గా చిట్టిమళ్ళ మణిచందన్

**వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ**




**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కే. యూ ప్రస్తుత వెహికిల్ ఇంచార్జ్ శ్రీరామోజు కృష్ణమూర్తి పదవి కాలం పూర్తీ కావటం తో ఈ ఖాళి ఏర్పడింది, మణిచందన్ తిరిగి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ పదవిలో కొనసాగుతారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మణిచందన్ ను అబినందించారు.

# కేంద్ర రైల్వే బోర్డు సభ్యులు యష్ పవార్ కి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్రాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మద్దిశెట్టి సామెలు బెంగళూరులో జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర రైల్వే బోర్డు సభ్యులు యష్ పవార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామెలు తెలంగాణలో రాబోయే ఎన్నికల వ్యూహాలపై, పార్టీ అభివృద్ధి గురించి, బలమైన యువతను ప్రోత్సహించడంపై సమగ్ర చర్చలు జరిపారు. అలాగే ఆగస్టు 9వ తేదీన జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానాన్ని యష్ పవార్ కి అందజేశారు. ఈ సమావేశాన్ని అభినందించిన యష్ పవార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్సీపీ పార్టీకి నూతన శక్తిని అందిస్తూ మద్దిశెట్టి సామెలు చేస్తున్న సేవలు ప్రశంసనీయం. పార్టీకి పట్టుసంస్కరణలు తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకం. ఇక జాతీయ స్థాయిలో నూతన నాయకత్వానికి మద్దిశెట్టి సామెలు నిలబడ్డారని, ఎన్సీపీ యువజన జాతీయ అధ్యక్షుడు ధీరజ్ శర్మ, జాతీయ అధ్యక్షుడు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మద్దిశెట్టి సామెలు సేవలను ప్రశంసిస్తూ ఆశీర్వచనాలు పంపినట్లు యష్ పవార్ తెలిపారు. సమర్పణతో పనిచేసే నాయకులు నేటి రాజకీయాల్లో వసంతాలు తీసుకురాగలుగుతారు. అని ఈ సందర్భంగా యష్ పవార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేని శివ శంకర్, పలగాని శ్రీనివాసరావు గౌడ్, శ్రీనివాస్ జి, తదితరులు పాల్గొన్నారు.

# నూలిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి






**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఈ నెల 11న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయడంపై జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరం లోపు వారందరికీ ఈ నెల 11న ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లావ్యాప్తంగా ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న జాతీయ నూలిపురుగుల నిర్మూలన దినోత్సవంపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యజమాన్యాలను ఆదేశించారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం వల్ల పిల్లలలో ఈ సమస్యల నుండి చాలా వరకు మెరుగుదల కనిపించిందన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు ఇవ్వబడతాయని, బడి బయట పిల్లలకు కూడా ఈ కేంద్రాలలోనే మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, కళాశాల కు ఒక అంగన్వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్త, ఏఎన్ఎంలను అనుసంధానం చేయాలని , రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎన్ఎంలు లేదా నర్సింగ్ ఆఫీసర్లు సంబంధిత ఇన్స్టిట్యూషన్ లో అందరికీ అందించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరంలోపు (2,35,000) పిల్లలు ఉన్నారన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల రీజనల్ కోఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు ఉండకూడదన్నారు. మండల స్థాయి సమావేశంలో సంబంధిత విభాగాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల ఇన్చార్జిలను భాగస్వాములను చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ భాగంగా పిల్లలకు చేతుల శుభ్రత, మంచి ఆహార అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర పొడిచేసి ఇవ్వాలని, రెండు సంవత్సరములు ఆ పై 19 సంవత్సరముల వారందరికీ ఒక పూర్తి మాత్ర నమిలి మింగించాలన్నారు. భోజనానంతరం వీరందరికీ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రోగ్రాం అధికారులు, ఆర్.బి.ఎస్.కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయన్నారు. ఏదైనా కారణంతో 11వ తేదీన మాత్రలు వేసుకోలేని వారికోసం 18వ తేదీన మాపప్ రౌండ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ డీవార్మింగ్ కు సంబంధించిన అన్ని అంశాలను, యాక్షన్ ప్లాన్, మందులు, ఇతర అంశాలను అలాగే వివిధ డిపార్ట్మెంట్ల బాధ్యతలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి, గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సోషల్ వెల్ఫేర్ డీడీ నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళా, జిల్లా పంచాయత్ అధికారి లక్ష్మి రమాకాంత్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్ మైనారిటీ వెల్ఫేర్ అధికారి గౌస్ హైదర్, పీడియాట్రిక్ అసోసియేషన్ నుండి డాక్టర్ నవీన్, డెమో అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీబీసీ" న్యూస్ ఛానల్‌తో విశ్వసనీయ సమాచారం







## ఆచార్య వల్లూరి రాంచంద్రం

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కేయూ రిజిస్ట్రార్ నేడు పోటీ ప్రపంచంలో కూడా బీబీసీ న్యూస్ ఛానల్ విశ్వసనీయతకు డోకా లేదని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాంచంద్రం అన్నారు.లి ఈ రోజు కాకతీయ యూనివర్సిటీ, దూరవిద్య న్యూ సెమినార్ హాల్ లో బుధవారం బిబిసి కలెక్టివ్ న్యూస్ రూమ్ అండ్ బిబిసి తెలుగు ఛానల్ ఆధ్వర్యంలో జర్నలిజం విద్యార్థులకు ఔట్ రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని వార్తలు సేకరించడంలో బిబిసి న్యూస్ ఇండియా ప్రపంచ దేశాలలో ప్రఖ్యాతి పొందిందని, రాష్ట్రంలో బిబిసి తెలుగు న్యూస్ విస్తరణతో తెలంగాణలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెల్పినారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అండ్ కల్చర్, బీబీసీ న్యూస్ ఇండియా విభాగాధిపతి, ఇక్బాల్ అహ్మద్ కీలకోపాన్యాసం చేస్తూ బీబీసీ ఛానల్ ద్వారానే విశ్వసనీయ సమాచారం ప్రజలకు చేరవేస్తున్నారని, బిబిసి ఛానల్ ప్రజలు ఆకర్షించే కథనాల్లో, కచ్చితత్వం, విశ్వసనీయత, ఉండటం వల్లనే బీబీసీ ప్రపంచంలో ప్రజల మన్ననలను పొందుతున్నదని తెలిపారు. 2017లో బీబీసీ రెండు డిజిటల్ భాషల్లో ఉండేది. అందులో ఒకటి హిందీ మరొకటి తమిళ భాషల్లో వెలువడేది. అటువంటిది 2017 తర్వాత బీబీసీలో ఆరు భాషల్లోకి విస్తరించిందని తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రంలో కూడా బిబిసి తెలుగు ఛానల్ ను ప్రవేశపెడుతున్నామని, బిబిసి లో ఒక కథనం పబ్లిష్ అయితే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంటుందని అన్నారు. అందువల్ల బి.బి.సి ఛానల్ లో పనిచేయాలని ఉద్దేశంతో విద్యార్థులు ముందుకు వస్తే ఉద్యోగంతో పాటు, మంచి వేతనం లభిస్తుందని అన్నారు. సమావేశానికి దూరవిద్య కేంద్రం డైరెక్టర్, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య సురేష్ లాల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఏఐ, చాట్ జిపిటి లాంటి అత్యాదునిక టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు విషయ పరిజ్ఞానం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ మాట్లాడుతూ బీబీసీ ఔట్ రీచ్ ట్రైనింగ్ స్కీం ద్వారా విద్యార్థులు ఎన్నో మెలకువలు తెలుసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె బిక్షాలు, బీబీసీ ఛానల్ అసిస్టెంట్ ఎడిటర్, అనిల్, అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, డాక్టర్ శ్రీకాంత్,డా. సుధాకర్, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు,ఈర్ల సురేందర్,ప్రనూప్ తదితరులు, పాల్గొన్నారు.

# కరీంనగర్ కమీషనరేట్‌లో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను సమర్పించి తమ నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన




సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.ఆర్. భీం రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజినీకాంత్,జానిమియ, శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మస్థలలో నలుగురు యూట్యూబర్లపై తీవ్ర దాడి

**ధర్మస్థల (కర్ణాటక) జై భీమ్ న్యూస్ :**

బుధవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రంలోనీ ధర్మస్థలంలో సౌజన్య ఇంటి సమీపంలో బిగ్ బాస్ రజత్‌ను ఇంటర్వ్యూ చేస్తున్న నలుగురు యూట్యూబర్‌లపై ధర్మస్థలానికి చెందిన కొంతమంది గూండాలు, దాదాపు 60-70 మంది వ్యక్తులు తీవ్రగా దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు యూట్యూబర్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు తెలిసింది. ధర్మస్థల సమీపంలోని సౌజన్య ఇంటి సమీపంలో ఇంటర్వ్యూ చేస్తున్న నలుగురు యూట్యూబర్‌లపై ప్రాణాంతక దాడి జరిగింది. ఈ సంఘటనలో చాలా మంది గాయపడి ఆసుపత్రిలో చేరారు. ఈ దాడిలో బాధితులను కుడ్లా రాంపేజ్ యూట్యూబ్ ఛానల్‌కు చెందిన అజయ్ అంచన్, యునైటెడ్ మీడియాకు చెందిన అభిషేక్, సంచారి స్టూడియోకు చెందిన విజయ్ మరియు కుడ్లా రాంపేజ్ కెమెరా పర్సన్‌గా గుర్తించారు. ఈ దాడిలో వారు తీవ్రంగా గాయపడ్డారు మరియు వారి కెమెరా, కారు మరియు ఇతర పరికరాలు ధ్వంసమయ్యాయి. ఈ యూట్యూబర్లు బిగ్ బాస్ కన్నడ రియాలిటీ షో పోటీదారుడు రజత్‌ను ఇంటర్వ్యూ చేయడానికి వెళ్ళినప్పుడు అతను సౌజన్య ఇంటికి వెళ్ళాడు. పంగల క్రాస్‌లోని సౌజన్య ఇంటి సమీపంలో ఇంటర్వ్యూ జరుగుతుండగా, దాదాపు 50 నుండి 100 మంది వ్యక్తులతో కూడిన పెద్ద గుంపు అకస్మాత్తుగా యూట్యూబర్లపై దాడి చేసినట్లు సమాచారం. దాడికి





కారణం: దాడి చేసిన వ్యక్తులు "ప్రార్థనా స్థలం పేరును కించపరిచారు" అని ఆరోపిస్తూ యూట్యూబర్లపై దాడి చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పర్యవసానం: దాడిలో గాయపడిన వారందరినీ ఉజిరేలోని బెనకా ఆసుపత్రిలో చేర్చారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. వారితో మాట్లాడిన కార్యకర్తల అభిప్రాయం ప్రకారం, సంఘటన జరిగిన అరగంట తర్వాతే, గూండాలను అరెస్టు చేయడానికి ఉన్నత స్థాయి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేపట్టారు. కర్ణాటకలోని డిజిటల్ మీడియా వేదిక అయిన డిజిటల్ మీడియా ఫర్ డెమోక్రసీ ఈ సంఘటనను ఖండించింది మరియు దోషులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ సంఘటన కర్ణాటకలో పత్రికా స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడిగా విస్తృతంగా ఖండించబడుతోంది.

## యూట్యూబ్‌లో చూసి భర్తను ఎలా చంపాలో ప్రియుడికి చెప్పిన భార్య

**మద్యం తాగించి.. చెవిలో పురుగుల మందు పోసి హత్య చేసిన ప్రియుడు**

**అనంతరం భర్త కనబడటం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య**

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో స్వీపర్‌గా పనిచేస్తూ తన భార్య రమాదేవి, ఇరవై ఏళ్ళ వయసు దాటిన కొడుకు, కూతుర్లను పోషిస్తున్న సంపత్(45). భార్య రమాదేవి సర్వపిండి విక్రయిస్తుండగా, తరచూ ఆమె వద్ద సర్వపిండి కోసం వచ్చి పరిచయం పెంచుకున్న కర్రె రాజయ్య(50). వీరి పరిచయం వివాహేతర సంబంధంగా మారడంతో ఎలాగైనా సంపత్ అడ్డు తొలగించుకోవాలని యూట్యూబ్‌లో చూసి పథకం వేసిన భార్య రమాదేవి. ఎవరి చెవిలోనైనా గడ్డి మందు పోస్తే చనిపోతారని యూట్యూబ్‌లో చూసి అదే పద్ధతిలో హత్య చేయాలని ప్రియుడికి సూచించిన రమాదేవి. పార్టీ చేసుకుందామని పిలిచి బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద సంపత్‌తో కలిసి మద్యం సేవించిన రమాదేవి ప్రియుడు రాజయ్య అతని స్నేహితుడు శ్రీనివాస్. మద్యం మత్తులో తూలుతూ కింద పడిపోగానే చెవిలో గడ్డి మందు పోసి, అతను చనిపోగానే రమాదేవికి ఫోన్ చేసి సంపత్ చనిపోయాడని తెలిపిన రాజయ్య. మరుసటి రోజు భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసి, ఆగస్టు 1వ తేదీన మృతదేహం దొరికిందని తామే పోలీసులకు తెలిపిన రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్. భర్త మృతికి కారణాలు తెలుసుకోకుండా, మృతదేహానికి పోస్టుమార్టం చేయొద్దని అడగడంతో రమాదేవిపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు. కాల్ డేటా, ఫోన్ లొకేషన్, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అదుపులోకి తీసుకొని విచారించగా తామే హత్య చేసినట్టు అంగీకరించిన రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్. దీంతో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించిన పోలీసులు,

## సైబర్ క్రైమ్ నేరాల నివారణపై అవగాహన సదస్సు






**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం అనంతసాగర్ లో గల సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్, తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో, వరంగల్ ఆధ్వర్యంలో సైబర్ జాగరుకతా దినోత్సవం అవగాహన సదస్సులో సైబర్ క్రైం డిఎస్పి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైబర్ నేరాలు, ఆన్లైన్ భద్రత గురించి అవగాహన కల్పించి, సైబర్ నేరాలైనటువంటి డిజిటల్ అరెస్ట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ క్రైమ్ సోషల్ మీడియాలో జరగకుండా వాటి అవగాహన పెంపొందించే విధంగా పోటీలు నిర్వహించడం జరిగింది. క్విజ్, నాటకం, షార్ట్ వీడియో, రిలీజ్ పోస్టర్ మొదలగు పోటీలలో సైబర్ నేరాలు ఆన్లైన్ భద్రత అనే అంశంపై పోటీలు నిర్వహించడం జరిగింది. ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థినిలకు బహుమతులు, ప్రశంసా పత్రాలతో ప్రోత్సహించారు. అంతేకాకుండా డిజిటల్ అరెస్ట్ నకిలీ పెట్టుబడుల పేరిట మోసాలు, ఆన్లైన్ నకిలీ కరెంట్ బిల్ మోసాలు, లోన్ యాప్స్, సైబర్ కాల్స్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా నందు ప్రకటనలకు సంబంధించి క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ వివరాలతో డబ్బులు ఖాళీ చేస్తున్న విషయమై, ఫోటోలు మార్ఫేసి కొరియర్ సంస్థ నుండి ఫోన్ కాల్స్ మొదలగు అంశాలలో జరిగే మోసాల విధానం గురించి మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు సైబర్ క్రైం బారిన పడితే రిపోర్టు చేసే విధానం గురించి సైబర్ క్రైమ్ సిబ్బంది వారు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సంబంధించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలి లేదా %షష.ఎఎవతీఎతీఱవవ.స్త్రశీజ.ఱఅ% అను వెబ్సైట్ నందు రిపోర్ట్ చేయాలని, ప్రతి స్టేషన్ నందు ప్రత్యేకంగా సైబర్ వారియర్స్ ను ఎంపిక చేసి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ డిఎస్పి కలకోట గిరి కుమార్, ఇన్స్పెక్టర్ యాసీన్, ఎస్సైలు చరణ్ అండ్ శివలు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోత్కూరులో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండలం ఎంపీపీఎస్ మోత్కూర్‌లో ఈ రోజు ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





కార్యక్రమంలో ప్రసంగించిన ఉపాధ్యాయులు ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన కీలక పాత్ర, విద్యా రంగంలో చేసిన సేవలను వివరించారు. విద్యార్థులు ఆయనపై కవితలు, వ్యాసాలు, పాటలు ప్రదర్శించి గౌరవం తెలిపారు. చివరగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందికి ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడిని తొలగించాలి

**జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారికి మెమొరాండం**

**డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు లకావత్ చిరంజీవి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జనగామ జిల్లా శివారులోని పసరమండ్లలో ఉన్నటువంటి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులకు విచక్షణారహితంగా కొట్టిన కాంట్రాక్టు ఉపాధ్యాయుడు పై తక్షణమే చర్యలు తీసుకొని, పాఠశాల నుండి తొలగించాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు లకావత్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులను కొట్టినా సిఆర్టీ తెలుగు ఉపాధ్యాయుడిని తొలగించాలని హన్మకొండలోని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో డీటీడీవో గారికి మెమోరాండం అందజేసినట్లు నాయకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమ బాలుర పాఠశాలలో తొమ్మిదో తరగతి కి చెందిన విద్యార్థులకు ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేయలేదని, విద్యార్థులకు రోజువారీ అందించే స్నాక్స్ ఇస్తాలేరని విద్యార్థులకు కొట్టడం వలన రాత్రికి రాత్రే ఎవరికి చెప్పకుండా ఆరుగురు విద్యార్థులు ఇంటికి వెళ్లిపోయారని, తరగతి గదులలో కాంట్రాక్టు ఉపాధ్యాయుడు ఇష్టం వచ్చినట్టు కొడుతున్నారని ఇంచార్జి హెడ్మాస్టర్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వహించారని హెచ్చరించారు. విద్యార్థులు ఫిర్యాదు చేయగానే ఇన్చార్జి హెడ్మాస్టర్ స్పందించి ఉంటే ఇలాంటి పరిస్థితులు జరిగేది కాదని, కాంట్రాక్టు ఉపాధ్యాయుడికి వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. గతంలో కూడా విద్యార్థికి కొట్టడంతో ఇంటికి పారిపోవడం వలన విద్యార్థి భయంతో పాఠశాలకు రాకుండా చదువుకు దూరం అయ్యారని గుర్తు చేశారు. కాంట్రాక్టు ఉపాధ్యాయుడు కొట్టడంతో విద్యార్థుల వీపుపై ఎర్రగా వాతలు తేలాయని, గాయాలు స్పష్టంగా కనిపించడంతో బయటికి చెపితే రేపు ఇంకా కోడతానాని విద్యార్థులకు భయభ్రాంతులకు గురి చేశారని ఆయన అన్నారు. దీంతో విద్యార్థులు ఇంటికి ఎవరికి చెప్పకుండా పారిపోవండంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయుడు విద్యార్థులకు కొట్టిన విషయం తెలుసుకున్న ఐటిడిఏ అధికారి పాఠశాలకు చేరుకోగానే ఉపాధ్యాయుడిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని విద్యార్థులు రాసి ఇచ్చారని, ఉపాధ్యాయుడు పాఠశాలకు వస్తే మేము పాఠశాలకు రాకుండా ఇంటికి వేళ్లిపోతామని అధికారులకు విన్నవించుకున్నారు. అనంతరం విద్యార్థులను కొట్టిన దెబ్బలను అడిగి తెలుసుకొని ఉపాధ్యాయుడికి తొలగిస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అదే విధంగా విద్యార్థులు పిర్యాదు చేయగానే స్పందించి ఉంటే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేదని అన్నారు. మరోకసారి ఇలాంటి ఘటనలు వేరే చోట పునరావృతం అయితే ఊరుకోమని అన్నారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సానుకూలంగా స్పందిచారని అన్నారు. ఉపాధ్యాయుని తొలగించని పక్షంలో ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.

## కాకతీయ విశ్వవిద్యాలయ కాంపస్‌లోని వసతి గృహాలు, కామన్ మెస్‌లకు షార్ట్ టర్మ్ సెలవులు

**వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్ సర్కులర్ విడుదల**

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ఈ షార్ట్ టర్మ్ సెలవులలో వసతి గృహలల్లో రిపేర్ లు, రేన్నోవేషన్ లు చేపట్టనున్నటు పేర్కొన్నారు, విద్యార్థులు తమ తమ సామాన్లతో రూమ్‌లు ఖాళి చేయాలి, అదే విధంగా విద్యార్థులు విధిగా రెన్యువల్ చేపించుకోవాలి, ఆగష్టు 15 వ తేది నుంచి రెన్యువల్ కు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చు అన్నారు, హాస్టల్ రెన్యువల్ లను అడ్మిషన్ ల రెన్యువల్ ల తో అనుసంధానిస్తునట్టు, నియమిత రెన్యువల్ ఫీజు చెల్లించిన వారికీ న్యూ హాస్టల్ లో వసతి కల్పిస్తామని, ఎం.ఈ.డి వారికీ మాత్రమే మెస్ సౌకర్యం కల్పిస్తామని, విద్యార్థులు గమనించాలని, ఆ సర్కులర్ లో పేర్కొన్నారు.

## కే.యూలో 40 రోజులపాటు స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ

**జై భీమ్ న్యూస్ కే. యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ అద్వర్యం లో 40 రోజుల "స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్" పై శిక్షణ తరగతులు సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 10 మధ్య నిర్వహిస్తునట్టు, సెల్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనా రావు ఒక ప్రకటనలో తెలిపారు, యూనివర్సిటీ విద్యార్థులు రూపాయలు 200/- (రూపాయలు రెండు వందలు మాత్రమే), నాన్ టీచింగ్ ఉద్యోగులు, మహిళలు ఇతరాలు రూపాయలు 1500/- (రూపాయలు పదిహేనువందలు మాత్రమే) యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ నాన్ యూనివర్సిటీ ఫండ్ లో చెల్లించి, ఆగష్టు 30వ తేది లోపు పేర్లు నమోదు చేసుకోవచ్చు అని అ ప్రకటనలో తెలిపారు.

## మీడియా అకాడమీ చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌లు అందుకున్న టిడబ్ల్యూజేఏ జర్నలిస్టులు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వెంకట్ నాయక్ కృషితో తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాద్ నాంపల్లి మీడియా అకాడమీ భవన్ లో ట్రైబల్ జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా టిడబ్ల్యూజేఏ జర్నలిస్టుల్ లు లావుడియా రాజు నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, గుగులోతు హుస్సేన్ నాయక్ ,భూక్య శ్రవణ్ కుమార్, భూక్య సిద్దు నాయక్, బాదావత్ ప్రవీణ్ కుమార్ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ తరగతులు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్, వారి బృందం కృతజ్ఞతలు తెలిపారు.



జై భీమ్
POWER OF PEOPLE

# చీరకట్టు కవిస్తున్న నిత్యశ్రీ



కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్‌లు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫొటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# వరుస ఫ్లాప్స్‌తో కనిపించకుండాపోయిన హీరోయిన్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్ధార్ధ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు మరియు తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. ఇప్పుడు ఈ బ్యూటీ సినిమాల పరంగా సైలెంట్ అయ్యింది. సినిమాల్లో బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను పలకరిస్తుంది రకుల్. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలను వదిలింది ఈ వయ్యారి భామ.



# జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. "ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?" అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.

# అంచనాలు పెంచుతున్న మంచు మనోజ్ సినిమా టైటిల్



టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నేటికి ఆయనకి 21 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మంచి విజయాలతో పాటు ఎన్నో ఒడిదుడుకులను కూడా ఎదుర్కొన్నారు. చాలా కాలంగా సినిమాలకి దూరంగా ఉన్న మనోజ్ ఇటీవల భైరవం అనే చిత్రంతో పలకరించాడు. మల్టీ స్టారర్ చిత్రంగా ఈ మూవీ అలరించింది. ఇక ఇప్పుడు మళ్లీ ఒక పవర్‌ఫుల్ సినిమాతో రెడీ అయ్యారు. తాజాగా "డేవిడ్ రెడ్డి" అనే టైటిల్‌తో మనోజ్ 21వ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి డైరెక్ట్ చేయగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్, మేకర్స్ విడుదల చేసిన సమాచారం ఈ ప్రాజెక్టుపై భారీగా ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొంటూ, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడి కథగా ఇది తెరకెక్కుతోంది. మనోజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని లుక్‌లో, ఒక విప్లవవాది పాత్రలో కనిపించనున్నారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు. ఢిల్లీలో పెరిగాడు. ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు అనే స్టేట్మెంట్‌తో రివీల్ చేసిన టైటిల్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇటీవల భైరవం సినిమాలో తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రశంసలు అందుకున్న మనోజ్, ఇప్పుడు మిరాయ్ అనే చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు. అలాగే "డేవిడ్ రెడ్డి"లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నారు. సినిమా కేవలం యాక్షన్ డ్రామా కాదు, ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన భావోద్వేగాలు, తాత్వికత కలగలిసిన హై ఓక్టేన్ డ్రామాగా రూపొందుతోందని తెలుస్తోంది. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మనోజ్ 21 సంవత్సరాల జర్నీని బ్యాంగ్‌తో సెలబ్రేట్ చేస్తున్నారు. ఈసారి, ఒక నిర్భయ తిరుగుబాటు దారుడిగా వస్తున్నారు. 21 టైటిల్ 'డేవిడ్ రెడ్డి'. ఇది 1897..1922 నేపథ్యంలో సాగే తీవ్రమైన చారిత్రక యాక్షన్ డ్రామా" అని చిత్రబృందం తెలిపింది. తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మనోజ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉన్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మనోజ్‌కి కంబ్యాక్ హిట్ ఇస్తుందా? అసలు "డేవిడ్ రెడ్డి" అనే పాత్రలో మనోజ్ ఎలా కనిపిస్తారు? అనేది తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.